# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు విజయవంతం






**కల్లూరు, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** తక్కువ పెట్టుబడులతో లాభ సాటి వ్యవసాయానికి శాస్త్రవేత్తల సూచనలు అందించారని మండల వ్యవసాయ అధికారి ఎం రూప తెలిపారు. శుక్రవారంవ్యవసాయ కళాశాల అశ్వారావుపేట శాస్త్రవేత్తలు డా ఎమ్.రామ్ ప్రసాద్, డా , పి ఝాన్సీ రాణి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని కల్లూరు మండలంలో పెద్ద కోరుకోండి గ్రామంలో నిర్వహించారు. డా. పి ఝాన్సీ రాణి మార్కెట్ లో గిరాకీ ఉన్న వరి రకాల లక్షణాలను సేంద్రియ వ్యవసాయం లొ పచ్చిరొట్ట పంటల ఉపయోగాలు, వాటిని ఉపయోగించడం వల్ల సేంద్రియ కర్బనం నేల కి అంది భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించ వచ్చని తెలిపారు. అదేవిధంగా పంట మార్పిడి ఆవశ్యకత, పంటల వైవిధ్య కరణం పాటించి అదనపు ఆదాయం పొందాలని రైతులను కోరారు. డా రామ్ ప్రసాద్ మాట్లాడుతూ, సమగ్ర యాజమాన్యాన్ని పాటించి సాగు ఖర్చు తగ్గించు కోవాలని తెలియ జేశారు. అదే విధంగా వరి లో నారు మడి మరియు ప్రధాన పొలం లో యాజమాన్య పద్ధతులు, కలుపు నివారణ, మట్టి పరీక్ష గురించి వివరించారు. సమస్యాత్మక భూములకు పరిష్కారాన్ని సూచించారు. వ్యవసాయ అధికారి రూప మాట్లాడుతూ ప్రభుత్వ సబ్సిడీ ల గురంచి రైతులకు తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నాగమణి, పంచాయతీ సెక్రటరీ బత్తుల నవీన్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకట లీల, పవన్ కళ్యాణ్ , విద్యార్థులు, రైతులు భారీ ఎత్తు లో పాల్గొని విజయంతం చేశారు.

# గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ (అటానమస్)లో అడ్మిషన్ల ప్రారంభం..



**కరీంనగర్ టౌన్ మే15(పీసీడబ్ల్యూ న్యూస్):** గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ (అటానమస్)లో బీఏ ఉర్దూ మీడియం కోర్సుకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల యాజమాన్యం. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఉర్దూ మీడియం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు రెండో దశలో బీఏ ఉర్దూ మీడియం కోర్సులో ప్రవేశాలు పొందాలని ప్రత్యేకంగా కోరుతున్నారు. ఈ కోర్సు ఉర్దూ మీడియం విద్యార్థుల ఉన్నత విద్య, స్వయం ఉపాధి మరియు ఉజ్వల భవిష్యత్తుకు మంచి అవకాశంగా నిలుస్తుంది. ఉర్దూ మీడియం ద్వారా ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ కోర్సులో చేరడం విశేషం. ఈ కోర్సులో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్స్ వంటి ముఖ్యమైన సబ్జెక్టులు బోధించబడతాయని, వీటి ద్వారా భవిష్యత్తులో టీచింగ్, గ్రూప్స్, ప్రభుత్వ ఉద్యోగాలు, పోలీస్ బ్యాంకింగ్, సోషల్ సైన్స్ వర్క్, జర్నలిజం రంగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మాతృభాషలో విద్యాభ్యాసం చేయడం వల్ల విద్యార్థులు సులభంగా మెరుగైన ప్రతిభ కనబరచగలరని వివరించారు. కేవలం పేరు కోసం ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం కళాశాలల్లో చేర్చడానికి బదులుగా, నాణ్యమైన ప్రభుత్వ సాధారణ కళాశాలలో విద్యార్థులను చేర్చుకోవాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ అనుభవజ్ఞులైన అధ్యాపకులు, సాధారణ తరగతులు, లైబ్రరీ, సెమినార్లు, కెరీర్ గైడెన్స్ మరియు పలు విద్యా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయి. సాధారణ విద్య ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం మరియు జ్ఞాన సామర్థ్యాలు పెరుగుతాయని పేర్కొన్నారు. కళాశాలలో ప్రవేశం పొందే అర్హులైన విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందించే ఆడ్‌షిప్‌తో పాటు అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ.30 వేల వరకు ఆదరణ పొందే అవకాశం కూడా ఉంది. దీని ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు చదువు కొనసాగించడంలో సహాయం అందుతుందని తెలుస్తుంది. ఇంటర్మీడియట్ అనంతరం ఏదైనా కారణంతో చదువు మానేసిన విద్యార్థులు కూడా తిరిగి విద్యను ప్రారంభించి దోస్త్ రెండో దశలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఆలిమ్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు కూడా ఈ కోర్సులో ప్రవేశం పొందవచ్చని తెలిపారు. కళాశాలలో మైనారిటీ హాస్టల్ కూడా అందుబాటులో లేదు, కరీంనగర్ ఇతర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా ఇక్కడ నివసిస్తూ ఉన్నత విద్యను అభ్యసించవచ్చు. ఈ కళాశాల ప్రత్యేకంగా బాలికల కోసం మాత్రమే నిర్వహించబడుతూ, సురక్షితమైన గౌరవప్రదమైన విద్యా వాతావరణాన్ని అందిస్తుంది. అడ్మిషన్లు మరియు మరిన్ని వివరాల కోసం క్రింది నంబర్లను సంప్రదించాలని సూచించారు: జబీన్ సుల్తానా: 9618876176 అర్షియా సుల్తానా: 9248955627 డాక్టర్ నాజియా రెహ్మాన్: 9030782343 ఉర్దూ మీడియా విద్యార్థులందరూ తమ ఉన్నత విద్య, మంచి భవిష్యత్తు మరియు ఉజ్వల కెరీర్ కోసం బీఏ ఉర్దూ మీడియం కోర్సులో ప్రవేశం పొందాలని కళాశాల యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.

## కాకతీయ ప్రభుత్వ కళాశాల (అటానమస్)లో ఆంగ్ల విభాగం ఎంఏ మొదటి సంవత్సరం విద్యార్థులు, బయటకు వెళ్తున్న ఎంఏ చివరి సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు






**హనుమకొండ: మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల (అటానమస్) ఆంగ్ల విభాగం, ఎంఏ మొదటి సంవత్సరం విద్యార్థులు, కళాశాల ప్రాంగణంలో చివరి సంవత్సరం ఎంఏ ఆంగ్ల విద్యార్థుల కోసం ఈరోజు ఒక వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఏ మొదటి సంవత్సరం ఆంగ్ల విద్యార్థిని కుమారి దివ్య, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందించి ప్రముఖులకు స్వాగతం పలికింది. అనంతరం ఆమె ఆంగ్ల విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎ. శ్రీనాథ్, అసోసియేట్ ప్రొఫెసర్ & పీజీ కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ టి.ఎస్. ప్రవీణ్ కుమార్, మరియు విభాగంలోని అధ్యాపక బృంద సభ్యులందరినీ వేదికపైకి ఆహ్వానించింది. డాక్టర్ టి.ఎస్. ప్రవీణ్ కుమార్ ఎంఏ ఆంగ్ల కోర్సుపై సంక్షిప్త నివేదికను అందించారు. ఆయన విద్యార్థులకు సాహిత్యంలో తమ జ్ఞానాన్ని నిరంతరం పెంపొందించుకోవాలని సలహా ఇచ్చి, బయటకు వెళు_న్న బ్యాచ్‌కు ఉజ్వల, విజయవంతమైన భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. విభాగాధిపతి (HOD) ప్రొఫెసర్ ఎ. శ్రీనాథ్, ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మొదటి సంవత్సరం విద్యార్థులను అభినందించారు మరియు చివరి సంవత్సరం విద్యార్థులు తమ తమ ప్రత్యేక రంగాలలో నైపుణ్యం సాధించి, NET మరియు JRF పరీక్షలకు కఠినంగా సన్నద్ధం కావాలని సూచించారు. ఇతర అధ్యాపక బృందం డాక్టర్ పి. దినకర్ మరియు డాక్టర్ బి. శ్రీనివాస్ (అసోసియేట్ ప్రొఫెసర్లు), డాక్టర్ ఎన్. రమేష్ చంద్ర శ్రీకాంత్, డాక్టర్ జి. రాజేష్, శ్రీ పి. జయకర్, మరియు శ్రీమతి బి. కిరణ్మయి (అసిస్టెంట్ ప్రొఫెసర్లు) స్ఫూర్తిదాయక సందేశాలు అందించి, విద్యార్థులు తమ లక్ష్యాలను అంకితభావంతో, సమయం వృథా చేయకుండా సాధించాలని ప్రోత్సహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ తన అధ్యక్షోపన్యాసంలో, తమ సీనియర్లకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించడంలో ఎంఏ ఇంగ్లీష్ విద్యార్థులు తీసుకున్న చొరవను ప్రశంసించారు మరియు వారు ఈ మధుర ఘట్టాలను ఎప్పటికీ పదిలపరుచుకోవాలని ఆకాంక్షించారు. ఆయన పీజీ విద్యార్థులను ఈ ప్రతిష్టాత్మక సంస్థకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని కోరారు. బి.ఏ ఇంగ్లీష్ లిటరేచర్, బి.ఏ క్రియేటివ్ అండ్ కంటెంట్ రైటింగ్, బి.కామ్ (లాజిస్టిక్స్), బి.ఎఫ్.ఎస్.ఐ, బి.బి.ఏ (రిటైల్ ఆపరేషన్స్) వంటి కొత్త అప్రెంటిస్‌షిప్ ఎనేబుల్డ్ డిగ్రీ ప్రోగ్రామ్‌లను (AEDP) ప్రవేశపెట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. 'ఫేర్‌వెల్ పార్టీ' మరియు 'సిగ్నేచర్ డే' నిర్వహణలో ప్రోత్సాహం, సంపూర్ణ మద్దతు అందించినందుకు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఎం.ఏ మొదటి సంవత్సరం విద్యార్థిని కుమారి భార్గవి వోట్ ఆఫ్ థ్యాంక్స్ చెప్పడంతో కార్యక్రమం ముగిసింది.

# ప్రవేశ పరీక్ష ప్రశాంతం



**కల్లూరు, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 20262027 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన టీజీఎస్‌డబ్ల్యూఆర్ జేసీ సెట్ ప్రవేశ పరీక్ష కల్లూరు గర్ల్స్ జూనియర్ కాలేజీలో ప్రశాంతంగా ముగిసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి. కనకదుర్గ తెలిపారు.ఎంపీసీ గ్రూప్‌కు సంబంధించిన ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 456 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, అందులో 247 మంది అమ్మాయిలు, 183 మంది అబ్బాయిలు ఉన్నారు.అయితే పరీక్షకు మొత్తం 403 మంది హాజరయ్యారు. వీరిలో 247 మంది అమ్మాయిలు, 156 మంది అబ్బాయిలు పరీక్ష రాశారు. హాజరు శాతం 88.38 శాతంగా నమోదైంది.మరోవైపు 53 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాలేదు. అందులో 26 మంది అమ్మాయిలు, 27 మంది అబ్బాయిలు ఉన్నారు.పరీక్ష నిర్వహణ సజావుగా జరిగిందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## చింతపల్లి బొడ్రాయి సెంటర్‌లో సీసీ కెమెరా ఏర్పాటు: సర్పంచ్ దీరవత్ వీరన్న



**సిరోల్ మే15 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండలం చింతపల్లి గ్రామంలో సర్పంచ్ దీరవత్ వీరన్న ఆధ్వర్యంలో ప్రధాన బొడ్రాయి సెంటర్ లో సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది వారు మాట్లాడుతూ నేరస్తులను పట్టుకోవడానికి సాంకేతికత ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు గ్రామ భద్రతతో భాగస్వామ్యం కావాలని కోరారు.వారి వెంట వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హనుమ తండాలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

- చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ చేత రిబ్బన్ కట్టింగ్





**కల్లూరు, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలో హనుమ తండా గ్రామంలో గుగులోతు రాణియా, కాంతి దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు గుగులోతు రాణియా, కాంతి దంపతులు మాట్లాడుతూ గతంలో తమ ఇల్లు అధ్వాన పరిస్థితిలో ఉండేదని, కాంగ్రెస్ పాలనలో తమ సమస్యను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు కేటాయించినందుకు నాయకులు ధరావత్ మోహన్ నాయక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను శాలువాలతో సత్కరించారు. అలాగే ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు.చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ గత పదేళ్లలో పేదలకు ఇళ్లు కేటాయిస్తామని చెప్పి మోసం జరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తూ వారి జీవితాల్లో ఆనందం నింపుతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రతి అర్హుడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవికుమార్, గ్రామ నాయకులు గుగులోతు గోబ్రియా, బానోతు బాలాజీ, ధరావత్ దేశ్యాలు పాల్గొన్నారు.

# 20న మెడికల్ షాపుల బంద్‌కు మద్దతు ఇవ్వండి

- ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి
- తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్



**హైదరాబాద్, మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20వ తేదీన ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ చేపట్టిన దేశ వ్యాప్త బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు డాక్టర్ గీసూలాల్ జైన్ తెలిపారు. మెడికల్ షాపుల బంద్ కు మద్దతు ఇవ్వాలని, పార్లమెంట్ లో తమ సమస్యను ప్రస్తావించి పరిష్కరించే విధంగా చూడాలని కోరుతూ శుక్రవారం పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. కెమిస్ట్స్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. అపోలో ఫార్మసీ మేనేజింగ్ డైరెక్టర్ శోభనారెడ్డి తో మాట్లాడి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నగరం లోని మెడికల్ షాపులను మూసివేసి బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇ-ఫార్మసీ, ధరల సమస్యను పరిష్కరించి, కెమిస్టులు, రోగుల భద్రతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షుడు డాక్టర్ ఘిసులాల్ జైన్, సంజయ్ కుమార్ మోడీ, ఆనంద్ కుమార్ గౌడ్, వికాస్ అగర్వాల్, సుధీర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# విహెచ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మహేష్ కుమార్ గౌడ్



**అంబర్ పేట మే 25(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా పదవి బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రతి నాయకుడికి తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. విహెచ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీలను మోసం చేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రజాభవన్ ముట్టడి ప్రభుత్వంతో సానుకూల చర్చలు





**హైదరాబాద్ మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమాభివందనాలు తెలియజేస్తూ, రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈరోజు ఉద్యమకారులు తమ ఆకాంక్షలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజా భవన్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కొన్ని జిల్లాల్లో పోలీసులు కొంతమందిని అదుపులోకి తీసుకోగా, మరికొందరు ప్రజాభవన్‌కు చేరుకున్నారు.అక్కడ విధుల్లో ఉన్న ప్రభుత్వ ప్రతినిధులు, తెలంగాణ ఉద్యమకారులు ఫోరం నాయకులు చేస్తున్న పోరాటాన్ని గమనించి వారిని చర్చలకు ఆహ్వానించారు. ఉద్యమకారుల డిమాండ్లు న్యాయసమ్మతమైనవని, ధార్మికమైనవని పేర్కొంటూ వెంటనే ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చారు.తదుపరి ఉన్నతాధికారులతో చర్చల నిమిత్తం ముగ్గురు ప్రతినిధులను పోలీసు ఉన్నతాధికారులు గౌరవంగా తమ వాహనంలో తెలంగాణ సెక్రటేరియట్ కు తీసుకెళ్లారు. ఈ ప్రతినిధుల్లో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కృష్ణరావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రమేష్ ఉన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉన్నతాధికారులతో ఫోరం నాయకుల చర్చలు కొనసాగుతున్నాయి. ఈ చర్చలు సానుకూల ఫలితాలను ఇవ్వాలని ఆశిస్తూ, ఇది తెలంగాణ ఉద్యమకారుల పోరాటానికి లభించిన ప్రాథమిక విజయం అని ఫోరం భావిస్తోంది. త్వరలోనే శుభవార్త అందుతుందని నాయకత్వం విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పరకాలలో ఘనంగా గ్రంథాలయ మహోత్సవం



గ్రంథాలయ అధికారికి పుస్తకాలను విరాళంగా అందజేస్తున్న డాక్టర్ అలిశాల అశోక్

**పరకాల, మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యా వారోత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాలలో 5వ రోజు గ్రంథాలయ మహోత్సవంలో భాగంగా గ్రంథాలయ దినోత్సవం, పుస్తక ప్రదర్శన మరియు పుస్తక విరాళంలు స్వీకరించే కార్యక్రమంను చేపట్టడం జరిగినది. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి సంతోష్ కుమార్ మాట్లాడుతూ కళాశాలకు గ్రంథాలయము కేంద్ర బిందువు లాంటిదని మారుతున్న కాలానికి అనుకూలంగా డిజిటల్ రిసోర్సెస్ కూడా పెంచుకోవలసిన అవసరం ఉందని దానికి అనుగుణంగా డిజిటల్ లైబ్రరీని మరింత అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ జి రాజేశ్వర్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నటువంటి పుస్తకాలు, జర్నల్స్ మరియు ఎలక్ట్రానిక్ రిసోర్సెస్ గురించి అధ్యాపకులు మరియు విద్యార్థులకు వివరిస్తూ పుస్తకాలు చదవడం జ్ఞానాన్ని ఇస్తే, పుస్తకాలు దానం చేయడం ద్వారా ఆ జ్ఞానాన్ని చిరస్థాయిగా నిలిపిన వారవుతారు అని కళాశాల అధ్యాపకులు గ్రంథాలయానికి పుస్తకాలు విరాళం చేయడము చాలా సంతృప్తినిచ్చిందని, కళాశాలకు అత్యధికంగా డాక్టర్ అలీషాల అశోక్ కుమార్ గారు 35 పుస్తకాలను విరాళంగా ఇవ్వడం జరిగింది అని పేర్కొన్నారు. తదనంతరం కళాశాల లో నిర్వహించిన పుస్తక ప్రదర్శనను అధ్యాపకులు, విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లయ్య స్టాప్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎలిషాల అశోక్, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ జి పావని, మరియు అధ్యాపకులు డాక్టర్ భీమ్ రావు, బి. మహేంద్రరావు, డాక్టర్ ఆడెపు రమేష్, డాక్టర్ కల్పన, డాక్టర్ కే జగదీష్ బాబు, ఏం సమ్మయ్య, ఆర్. ఈశ్వరయ్య, ఎస్ రాజశ్రీ, డాక్టర్ డి సంజయ్ కుమార్, పవన్ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవంలో భాగంగా

# ఘనంగా మన గ్రంథాలయ జ్ఞానోత్సవం..



**హనుమకొండ : మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవంలో భాగంగా 5వ రోజు అనగా నేడు 15-05-2026 "మన గ్రంథాలయ జ్ఞానోత్సవం" కార్యక్రమమును నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పుస్తక ప్రదర్శనను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ గారు ప్రారంభిస్తూ పుస్తక పఠనం యొక్క ఆవశ్యకతను దాని ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. జ్ఞాన సమార్జనలో గ్రంథాలయంలోనీ వివిధ రకాల పుస్తక పుస్తకేతర వనరుల ఎంతో ఉపయోగపడునని విద్యార్థిని విద్యార్థులందరూ వాటిని వినియోగించుకొని అకాడమిక్ కెరియర్ తో పాటు పరిపూర్ణమైన వ్యక్తిత్వాన్ని జీవితంలో పెంపొందించుకోవచ్చని ఉద్బోధించారు. ఈ సందర్భంగా ఉత్తమ రీడర్ బహుమతులకు ఎంపిక చేసిన ఏ సింధు, కే సహస్ర, ఎస్ శిరీష, కే సంపత్ కుమార్, జె శరత్ విద్యార్థులకు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ గారు ప్రధానం చేశారు. అంతేగాక కళాశాల గ్రంథాలయానికి పుస్తకాలను బహుకరించిన పుస్తకదాతలను సన్మానిస్తూ పుస్తకాల వితరణ వలన జ్ఞానం అందించిన వారవుటయే కాక గ్రంథాలయాల అభివృద్ధికి తోడ్పడిన వారు అవుతారని అందువలన అందరూ పుస్తకాల వితరణను ఒక ఉద్యమంగా కొనసాగించవలెననే స్ఫురణను కలిగించారు. ఈ సందర్భంగా కళాశాల గ్రంథపాలకుడు డాక్టర్ ఎన్ భారత్ మాట్లాడుతూ విద్యాసంస్థలకు గ్రంథాలయం హృదయం లాంటిదని పుస్తకాలు ఆత్మా అని గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ మన గ్రంథాలయ జ్ఞానోత్సవం కార్యక్రమంలో ఆర్థిక శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ పి మాలతీలత గారు పుస్తక సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల వివిధ విభాగాల ఆధ్వర్యంలో కూడా పుస్తక ప్రదర్శనను మన గ్రంథాలయ జ్ఞానోత్సవం సందర్భంగా నిర్వహించారు. పత్రికా విలేకరులు శ్రీ వై హరీష్ గారు, శ్రీ ఎం రాజేష్ గారు మన గ్రంథాలయ జ్ఞానోత్సవంలో భాగంగా గ్రంథాలయాన్ని సందర్శించి విద్యార్థిని విద్యార్థులు పుస్తక పఠనాశక్తిని, పఠన సంస్కృతిని ప్రోత్సహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ -1 డాక్టర్ కే రజనీలతా మేడం గారు , వైస్ ప్రిన్సిపాల్ -2 డాక్టర్ డి రాజశేఖర్ గారు, ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ పి దినకర్, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ రవికుమార్, గ్రంథాలయ కమిటీ సభ్యులు - సిబ్బంది , ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్పొరేటర్ అంజన్ కుమార్ జన్మదిన వేడుకలు











**కరీంనగర్ టౌన్ మే 15(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్పొరేటర్ అంజన్ కుమార్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు నగరంలోని పలు ప్రాంతాల్లో పుట్టినరోజు కేక్ కట్ చేయడంతో పాటు అన్నదానాలు మజ్జిగ పంపిణీ మిఠాయిల పంపిణీ లాంటి కార్యక్రమాలు చేపట్టి అంజన్ కుమార్ గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా "అంజన్ కుమార్ కార్పొరేటర్‌గా, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారు. డివిజన్ అభివృద్ధితో పాటు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కరీంనగర్ నగరంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయం" అని కొనియాడారు. ఎస్.ఆర్.ఆర్.కళాశాల మైదానంలో కాంగ్రెస్ నాయకులు వీరదేందర్ పటేల్ ఆధ్వర్యంలో వాకర్స్ తో కలిసి కేక్ కట్ చేసి అనంతరం వాకర్స్ కు రాగి జావా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్, మహమ్మద్ ఇమ్రాన్, పెంట శేఖర్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరైనారు 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్యుల అంజన్ కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నేతలు మల్లికార్జున రాజేందర్, వరాల నరసింగం, సరిల్ల ప్రసాద్, పడిశెట్టి భూమయ్య, చాడగొండ బుచ్చిరెడ్డి, పర్వత మల్లేశం, గుమ్మడి రాజకుమార్, కాంతార జగన్ రెడ్డి, ఆకుల ఉదయ్, కల్లపల్లి బాలరాజు, గంట శ్రీనివాస్, మడుపు మోహన్, గడ్డం శ్రీరాములు, దుగ్గ మహేందర్, బొమ్మ ఈశ్వర్ గౌడ్ తదితరులు మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వైద్యుల అంజన్ కుమార్ హాజరై స్వయంగా కట్ చేశారు.కార్పొరేషన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కంకణాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేటర్లు వరాల నరసింగం, పర్వతాల మల్లేశం, ఆకుల నందిని ఉదయ్ తో పాటు పలుకు కాంగ్రెస్ నేతలు హాజరై కేక్ కట్ చేశారు.నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహ్మద్ అలీ ఆధ్వర్యంలో కరీముల్లా షా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఫహద్ ఆధ్వర్యంలో మంచిర్యాల చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యాం సుందర్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేక్ కట్ చేశారు,కార్పొరేషన్ కాంగ్రెస్ కార్యదర్శి సిరిపురం మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో టవర్ సర్కిల్ వద్ద చిరు వ్యాపారులకు వినియోగదారులకు మజ్జిగ పంపిణీ చేసినారు, కార్పొరేషన్ కాంగ్రెస్ కార్యదర్శి పిట్టల సంతోష్ ఆధ్వర్యంలో మంచిర్యాల చౌరస్తా వద్ద అన్నదానం నిర్వహించినారు.కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్ గని, ఆసిఫ్, సర్వర్ ఆధ్వర్యంలో నాకా చౌరస్తా వద్ద కేకు కటింగ్ చేసి స్థానికులకు పంపిణీ చేశారు.మాజీ కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద కేక్ కటింగ్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు జరిపినారు.యూత్ కాంగ్రెస్ నేత కొండా హరీష్ ఆధ్వర్యంలో టవర్ సర్కిల్ వద్ద వ్యాపారస్తులకు, వినియోగదారులకు అల్పాహారం పంపిణీ చేశారు .16వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ కాంతార జగన్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాపూర్ లో కేక్ కటింగ్ చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ వరాల నరసింగం ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన అంజన్ కుమార్ పుట్టినరోజు వేడుకలకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పర్వత మల్లేశం, హస్తపురం తిరుమల, రమేష్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారుకొత్తపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అర్బన్ డిసిసి కార్యదర్శితో పాటు పలువురు నాయకులు హాజరై పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసినారు. ఈ కార్యక్రమంలో దుబ్బాసి కుమార్, పొన్నం శ్రీనివాస్, యాస్వాడ రాజు, జేరిపోతుల వాసు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలలో నాయకులు మడుపు మోహన్,నేహాల్ అహ్మద్, వంగల విద్యాసాగర్, ఆకుల ఉదయ్, ఎస్ ఏ మోసిన్, బొబ్బిలి విక్టర్, అబ్దుల్ రహమాన్,మాదాసు శ్రీనివాస్, వసీం, నాగుల సతీష్, కుంభాల రాజకుమార్, మూల జైపాల్, ఆనంద్, గడప శ్రీనివాస్, అమీర్, మంద మహేష్, ఊకంటి రవీందర్ రెడ్డి, కూన దామోదర్, బషీరుద్దీన్, చర్ల పవన్, బొమ్మ ఈశ్వర్ గౌడ్, గడ్డం శీను, పొన్నం శ్రీనివాస్, గడ్డం శ్రీరామ్, దుబాసి కుమార్, కలీముద్దీన్, సింగిరెడ్డి రాంరెడ్డి, స్వప్నశ్రీ, అందే శంకర్, లాయికు, మాజీద్ అలీ ఖాన్, ఇరుముల్ల మల్లేశం, ఒత్తిని చంద్రయ్య గౌడ్, హస్తపురం రమేష్,సుదర్శన్, దండిరవీందర్, పాషా,మంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

